RNI No. APTEL . 2008/26479 Postal Reg. No. R&D/RNP/HSE/897/2015-17: Date of Publication 5th of every month. Postage Date: 9th of every month

# క్షత్రియప్రభ

తెలుగు మాస పత్రిక

# KSHATRIYA PRABHA

సంపుటి: 07 | సంచిక: 11 | హైదరాబాద్ | సెప్టెంబరు 2015 | పేజీలు: 16 | వెల ₹. 10/-






# తేనెకంటే తీపి తెలుగు భాష

తెలుగు.. ఆ పదం వింటే ఓ అనిర్వచనీయమైన అనుభూతి. అందుకే అన్నారు తేనే కన్నా తీయనైనది, పాలకన్నా స్వచ్ఛమైనది తెలుగుభాష ఒక్కటేనని, మల్లెకన్నా తెల్లనైనది, అమ్మప్రేమకే అందనిది నా తెలుగు నేల ఒక్కటేనని, ఈ నేల సువాసనను ఎందరో మహానుభావులు ప్రపంచమంతా వెదజల్లారు. నన్నయ్య నుంచి ఆంధ్రభోజ శ్రీకృష్ణదేవరాయ వరకు తెలుగుజాతి గొప్పదనాన్ని దిగంతాలకు, చాటి చెబితే, ఈ నాటి కవులు తెలుగులోని తియ్యదనాన్ని అమ్మప్రేమకన్నా గొప్పగా, మధురాతి మధురంగా వర్ణించారు. దేశంలో ఎన్ని భాషలున్నా సరే అవి తెలుగుభాషకు సాటిరావు. తెలుగు నేల నుండి దూరంగా వెళితే తప్ప తెలుగుభాష తీయదనం తెలియదంటారు. పసివాడని అమాయకత్వం, నిర్మలత్వం రాశిగా పోసి ఉన్న భాష మన తెలుగు భాష. పదాల అమరికలో మెండైన నిండుదనం కలిగి ఉన్న తెలుగు భాషలో మాట్లాడుతుంటే పదనిసలు ఏవైనా అలా జారిపోతుంటాయి. ప్రాంతాలు వేరైనా మన అంతరంగం ఒక్కటేనని చాటి చెప్పాల్సిన తరుణం రాబోతుంది. మాతృభాషను మృతభాష కాకుండా కాపాడాల్సిన బాధ్యత తీసుకోవాల్సి ఉంది. ప్రపంచలో ఎన్నో ప్రాంతీయ భాషల మనుగడ నేడు ప్రశ్నార్థకంగా మారిన మాట వాస్తవం. అయితే తేనెలొలుకు మన తేట తెలుగు భాషకు ప్రస్తుతానికీ ప్రమాదం లేదని ఢంకా భజాయించి చొప్పొచ్చు. వేయి సంవత్సరాలకు పైగా తలవంచకుండా రెపరెపలాడుతున్న ఘనచరిత్ర కలిగిన మాతృభాష మనది. 'ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్'గా పేరుగాంచిన తెలుగు వెలుగు. వెలవెలబోయే పరిస్థితి కనీసం మనతరం బ్రతికి ఉండగా రాదు!. తెలుగు భాష మహా సముద్రం వంటిది. కొన్ని ఇతర భాషా పదాలు ప్రవాహాలుగా వచ్చి చేరినంత మాత్రాన ఇందులో కాలుష్యం పెరగదు! మన తెలుగు భాషను కంటికి రెప్పలా కాచుకునే బాధ్యత నేటి తెలుగు యువలోకానిదే. అమ్మమాటలోని తియ్యదనం. చిన్నారి చూపులోని పసితనం ఇన్ని కలగలిసిన తెలుగుభాషే ఓ ప్రభంజనం. కులాలు, మతాలు, ప్రాంతాలు వేరైనా "చెయ్యెత్తి జై కొట్టు తెలుగోడా, మన భాష గొప్పదనాన్ని చాటు బుల్లోడా.." ఏ దేశమేగినా ఎందుకాలిడినా నీ జాతి గొప్పదనాన్ని పొగిడే అవకాశాన్ని మరువొద్దంటూ రాయప్రోలు ఆనాడే చాటిచెప్పారు. ఆయన చెప్పినట్లు ప్రపంచ పటంలో నీవు ఎక్కడ ఉన్నా నీ దేశ గొప్పతనాన్ని చాటి చెప్పాలి. రెండు రాష్ట్రాలుగా విడిపోయినా తెలుగునేలపై పుట్టినందుకు రుణం తీర్చుకునే అవకాశం మాత్రం మరువొద్దు. ◆

# గురుభ్యోన్నమః

తల్లితండ్రులిచ్చు మనకు భౌతిక దేహంబు. గురువేమో మన భవితకు చూపు దీపమ్ము. గురువనగా వెలిగేటి మణిదీపము. గురి గల్గిన అతడిచ్చును జ్ఞానకాంతి! సుజ్ఞాన మిచ్చి విజ్ఞానిని చేయు, అజ్ఞాన తిమిరమెల్ల బాయునతని చెంతరా!!

"మాతృదేవోభవ – పితృదేవోభవ – ఆచార్యదేవోభవ" అన్నారు పెద్దలు. తల్లి, తండ్రి తరువాత స్థానం గురువుదే అని స్పష్టం చేశారు. "గురువు" అనే పదానికి ప్రత్యేకమైన అర్థముంది. "గు" అంటే చీకటి. "రు" అంటే తొలగించు అని అర్థం. అజ్ఞానమనే చీకటినే తొలగిస్తాడు కాబట్టి గురువు అనే పేరు స్థిరపడిపోయింది. "గు" అంటే గుహ్యమైనది, తెలియనిది. "రు" అంటే దానిని రుచ్యము చేసేది. అంటే ఆ రహస్యమైన దానిని తెలియపరిచేది. ప్రేమ, ఆప్యాతలకు చిహ్నంగా నిలిచే గురువు విద్యార్థుల కలలను నిజం చేసే ప్రత్యక్ష దైవం. సాక్షాత్తూ భగవంతుడే తనకు మారుగా ఉపాధ్యాయుని పంపాడని ఆర్యోక్తి. ప్రయత్నం మానవ లక్షణం. విద్యార్థి చేసే ప్రతి ప్రయత్నానికీ గురువు ఆశీస్సులు ఉంటాయి. ఉత్సాహ ప్రోత్సాహాలుంటాయి. గురువు నుంచి వాటిని పొందడం ముందుగా విద్యార్థి కర్తవ్యం. అది అతని బాధ్యత. ఒక కుటుంబంలాంటి సమాజంలో ఎవరు ఏ బాధ్యతను నిర్వహిస్తున్నా గురువు నిర్వహించే బాధ్యత సాటిలేనిది. దేనితోనూ పోల్చదానికి వీలులేనిది. ఎందుకంటే గురువు జీవితాన్ని మారుస్తాడు. ఒక తల్లి లేదా తండ్రి తమ తమ కుటుంబాలపై ప్రభావం చూపవచ్చు. కాని ఒక గురువు బాధ్యత ఆ సమాజం పైనే తీవ్ర ప్రభావాన్ని చూపుతుంది. గురువు జాతీయ నిర్మాణకర్త కాబట్టి కర్తవ్య నిర్వహణలో ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలి. నవ నాగరిక సమాజంలో ఆయనో సాధారణ మనిషి అయినా ఆదియుగం నుండి ఆధునిక శకం వరకూ ఆయనే ఋషి. జాతి జీవన వికాస మార్గదర్శకుడతడు. సమాజ దేవాలయానికి సిసలైన పురోహితుడు. అతడే ఉపాధ్యాయుడు, సృష్టి స్థితి లయల నిర్దేశకుడు! గురు శిష్య సంబంధం చాలా ముఖ్యం. విద్యార్థుల మనసును విశ్లేషించడంల ఉపాధ్యాయుడు ఎంతో ముందుంటాడు. అందుకోసం ఆయన ఆ విద్యార్థితో ఎంతో చనువుగా మెలుగుతాడు. స్నేహం చేస్తాడు. పరకాయ ప్రవేశం చేస్తాడు. ఇదంతా జరగాలంటే ఆ ఉపాధ్యాయునికి ఎంతో సహనం అవసరం. అసహనం ఎదుటి వారి ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీస్తుంది కాబట్టి శాంతానికి చిహ్నంగా ఉపాధ్యాయుడు ఎల్లప్పుడూ నిలిచివుంటాడు. అంతే కాదు ఉపాధ్యాయుడు విద్యార్థుల భవిష్యత్తును సన్మార్గంలోకి తీసుకెళ్లే చోదకునిగానూ, వారి మానసిక ఉన్నతికి పాటుపడే వైద్యునిగానూ, వివిధ రకాల పరిస్థితులను విడమరిచి చెప్పడంలో శాస్త్రజ్ఞునిగానూ, కలబోసి వివరిస్తూ ఆపైవచ్చే ఫలితాన్ని చూపేందుకు విశ్లేషకునిగానూ, అతనికి బలమైన నిర్మాణాత్మక శక్తినిచ్చేందుకు సమాజ నిర్మాతగానూ, ఇలా సంఘంలో ప్రతి వృత్తినీ తనలో ఇముడ్చుకొని, తానే అన్ని వృత్తులని నిర్వహించేవాడిగా విద్యార్థికి సంపూర్ణ అవగాహన కలిగేట్లు చేస్తాడు. ఉపాధ్యాయ వృత్తి ఎన్నో ఉన్నత విలువలు కలిగిన వృత్తి, దేశానికి అధినేత అయినా ప్రాణం పోసే వైద్యుడు అయినా, చట్టాన్ని పరిరక్షించే రక్షకభటులైనా, ఏ వృత్తిలోనూ వారైనా సరే ఒక ఉపాధ్యాయుని దగ్గర విద్యని అభ్యసించిన వారే. పిల్లలు అతి సున్నిత మనస్తత్వం గల వాళ్లు. కనుక ఉపాధ్యాయులు స్నేహభావంతో ఆదరించాలి. వారికి మన పట్ల భయం కాకుండా, స్నేహ భావం కలిగేలా చూసే బాధ్యత వారిది. విద్యార్థి కూడా విద్యాలయంలో విద్య పూర్తికాగానే ఆ ఉపాధ్యాయునితో తనపని పూర్తై పోయిందనుకోకూడదు. విద్యాలయం నుంచి బైటికొచ్చాకే అతనికి ఉపాధ్యాయుడి సందేశం అవసరమవుతుంది. అప్పటివరకు కంటికి రెప్పలా చూసుకున్న ఉపాధ్యాయుని స్థానంలో అతనికి ఆ ఉపాద్యాయుని సందేశం మాత్రమే తోడుగా ఉంటుంది. కాబట్టి ఉపాధ్యాయుని నుంచి అప్పటివరకు తాను నేర్చుకున్న నడవడి, క్రమశిక్షణ మాత్రమే అతను పై అంతస్తులకు ఎదిగేందుకు దోహదపడతాయి. ఇప్పుడే విద్యార్థి అత్యంత అప్రమత్తతతో తో నడుచుకోవాలి. ఇది అతని భవిష్యత్తుపై ప్రభావాన్ని చూపుతుంది. కాబట్టి తన గురువును తలుచుకుంటూ అడుగులేస్తే ఆ అడుగులు మరి అభ్యుదయంవైపే చకాచకా సాగుతాయనడంలో సందేహం లేదు. దేశానికి నేత అయినా గురువుకు విద్యార్థియే. ఉపాధ్యాయుల దిశానిర్దేశమే లేకపోతే విద్యార్థుల జీవితాలు చీకటి ప్రయాణాలు అవుతాయి. "విద్యకు విద్యార్థులు అంకితం. ఉపాధ్యాయులు విద్యార్థులకు అంకితం" ఈ అవినాభావసంబంధంతోనే సంస్కారవంతమైన సమాజనిర్మాణం" అని చెప్పిన భారత మాజీ రాష్ట్రపతి, తత్వవేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినోత్సవాన్ని" ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్నాం. మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపిజె అబ్దుల్ కలాం కూడా ఉపాధ్యాయుడే!. ◆



నిరాశ చెందకుండా ఆశతో జీవించాలి.

# ఎడిటర్ వాయిస్



## నూతనోత్సాహంతో ముందడుగు

భవిష్యత్తు కార్యచరణ, గడచిన కాలంలో అమలు చేసిన వివిధ సంక్షేమ, సహాయ కార్యకలాపాల పట్ల ఆల్ ఇండియా క్షత్రియ ఫెడరేష్, ఫెడరేషన్ ఆఫ్ క్షత్రియ సేవా సంఘమ్స్ సర్వసభ్యసమావేశాలు సంతృప్తికర, సానుకూల వాతావరణంలో హర్షం వ్యక్తం చేయడం హర్షదాయకం. గత నెల 30వ తేదీ హైదరాబాద్ జూబిలీ ఇంటర్నేషనల్ సెంటర్‌లో ఎఐకెఎఫ్, ఎస్‌కెఎఫ్ఎఫ్ వార్షిక సమావేశాలు విజయవంతం అయ్యేందుకు సహకరించిన ప్రతి కార్యవర్గ సభ్యునికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను. జాతీయ స్థాయిలో ఎఐకెఎఫ్ కార్యక్రమాలను మరింత విస్తృతపరచి ప్రపంచ వ్యాప్తంగా ఉన్న క్షత్రియ సామాజిక వర్గానికి అన్ని విధాల సహకరించేందుకు అదే మాదిరి, అన్ని అనుబంధ సంస్థలు ఎఐకెఎఫ్‌ను బలోపేతం చేసేందుకు సమిష్టి సహకారం అందించాలని వార్షిక సమావేశం తీర్మానించడం గర్వకారణం. జాతీయ స్థాయిలో ఎఐకెఎఫ్ పటిష్టంగా ఉన్నప్పుడే క్షేత్రస్థాయిలో సమితులు, సంఘాలు, పరిషత్‌లకు ఫలాలు అందుతాయని, తద్వారా గ్రామ స్థాయిలో ప్రతి క్షత్రియ వర్గీయునికి అర్హత బట్టి తోడ్పాటు లభిస్తుందని, ఐక్య ఘటనతోనే అందరూ లబ్ది పొందుతారని సమావేశం అభిప్రాయపడింది.

అంతర్జాతీయ స్థాయిలో క్షత్రియ సామాజిక వర్గం ఎఐకెఎఫ్‌కు సహాయ సహకారాలు అందించేందుకు సంసిద్ధంగా ఉందని వనరుల సమీకరణ ఒక సమస్యకాదని అభిప్రాయపడింది. ఫరీదాబాద్‌లో హర్యానా ప్రభుత్వం ఎఐకెఎఫ్‌కు మంజూరు చేసిన సువిశాల స్థలంలో జాతీయ స్థాయి కార్యాలయ భవన నిర్మాణం త్వరలో ప్రారంభించేందుకు కార్యాచరణ సిద్ధమయింది. దేశవ్యాప్తంగా వివిధ రంగాలలో క్షత్రియ సామాజిక వర్గాన్ని మరింత ముందుకు తీసుకెళ్ళేందుకు వీలుగా యువతీ యువకులకు విద్యా, ఉద్యోగ, పారిశ్రామిక రంగాల్లో ప్రోత్సహం కల్పించే విధంగా కార్యాచరణ సిద్ధమవుతున్నది. ఫరీదాబాద్‌లో నిర్మించనున్న కేంద్ర కార్యాలయం దేశవ్యాప్తంగా క్షత్రియ సామాజిక వర్గానికి ఒక కేంద్రీకృత సమాచార వ్యవస్థగా రూపొందనున్నట్లు సమావేశం స్పష్టం చేసింది. నిర్దిష్ట ప్రణాళిక అమలు కావాలంటే ప్రతి స్థాయిలో అంకితభావం, పట్టుదల, శ్రద్ధ అవసరమని, అప్పుడే క్షత్రియ, రాజ్‌పుట్‌ల సహాయ సంక్షేమ కార్యక్రమాల అమలు ద్వారా జాతి పురోభివృద్ధికి మార్గం సుగమవుతుందని అభిప్రాయపడ్డారు. సామాజిక వర్గంలో అట్టడుగు స్థాయిలో, అర్హులైన వారికి సహాయం అందాలంటే సమితులు మరింత శ్రద&ధ తీసుకోవలసి ఉంటుందని అభిప్రాయం వ్యక్తమయింది.

జాతీయ స్థాయిలో, దక్షిణ భారత స్థాయిలో యువతీ యువకులకు ఉద్యోగ కల్పనలో సహాయపడే రీతిలో శిక్షణ ఇస్తున్న రెండు "సెంటర్ ఫర్ ఎక్స్‌లెన్స్ ఇన్ ఎడ్యుకేషన్" సంస్థలు మరింత బలోపేతం కావాల్సిన అవసరం ఉందని ఏకాభిప్రాయ వ్యక్తమయింది. సమాచార వాహినిగా ఉన్న 'క్షత్రియప్రభ' మాసపత్రిక, వెబ్‌సైట్, "క్షేత్ర" శిక్షణ సంస్థలలో నూతన అధ్యాయాలు ప్రవేశపెట్టాల్సిన అవసరాన్ని సమావేశం గుర్తించింది. ఫరీదాబాద్ కేంద్ర భవన నిర్మాణానికితోడు సెంటర్ ఫర్ ఎక్స్‌లెన్స్ మరింత విజయవంతంగా నిర్వహించేందుకు వనరులు సమీకరించుకోవలసిన బృహత్ కార్యక్రమంలో అందరు పాల్గొనాలని సమావేశం పిలుపు నిచ్చింది. యువతీ యువకుల భవిష్యత్‌కు బంగారు బాట వేయాలంటే ఉద్యోగ కల్పన, దిశలో అవకాశాలు మెరుగుపరచి, పోటీని తట్టుకునే విధంగా శిక్షణ ఇవ్వాలని, గ్రామస్థాయినుంచి నగర స్థాయివరకు ఈ అవకాశాన్ని ప్రతి యువతీయువకునికి అందుబాటులోకి తెచ్చినప్పుడే సార్ధకత ఏర్పడుతుందని అభిప్రాయం వ్యక్తం కావడం సంతోషకరం.

ఎఐకెఎఫ్, ఎఫ్‌కెఎస్ఎస్ పరస్పర సహాయ సహకారాలు అందించుకుంటూ, చేయి చేయి కలిపి నడిచినప్పుడే ఆశించిన ఫలితాలు సాధించగలమని పలువురు విశ్వాసం వెలిబుచ్చారు. క్షత్రియ సామాజిక వర్గంలో ఆర్థిక, స్థోమత, స్థాయి ఉన్నవాళ్లు అనేకమంది ఉన్నందువల్ల సంస్థ నిర్వహణకు ఆర్థిక ఇబ్బందులు ఉండబోవని వక్తలు, సభ్యులు అభిప్రాయపడ్డారు. క్షత్రియ సామాజిక వర్గంలో ఆపన్నులకు ఇతోధిక సహాయం అందించేందుకు విద్య, ఉపాధి, కుటుంబం, వివాహ పరమైన అంశాలను క్రోడీ కరించి 'డేటా' సంఖ్యాపరమైన వివరాలు సేకరించేందుకు అన్ని స్థాయిలో చొరవ ప్రదర్శించాలి. జాతీయ స్థాయిలో కార్యక్రమాలను ఎఐకెఎఫ్, ఎఫ్‌కెఎస్ఎస్ బాధ్యులు మాత్రమే బరువు మోయలేరు. గ్రామంలో క్షేత్రస్థాయి నుంచి వ్యక్తిగత వివరాలు సేకరించి వెబ్‌సైట్‌లో నిక్షిప్తం చేసినప్పుడే సహాయ కార్యక్రమాలు నిరాటంకంగా సాగుతాయి. ఎఐకెఎఫ్ అంతర్జాతీయ స్థాయిలో విస్తృత మవుతున్నందువల్ల వదాన్యులు ముందుకురావాలి. వృద్దులకు, వ్యాధిగ్రస్తులకు, వితంతువులకు కూడా అండగా నిలవాలి. ఉద్యోగ లభ్యత, అవకాశాలు, అర్హతలు, ప్రతిభ, పోటీతత్వం, గురించి విద్యార్థులు, విద్యార్థినులు, విద్యావంతుల్లో అవగాహన కల్పించాలి. ఆధునిక శాస్త్ర పరిజ్ఞానం విస్తృతమవుతున్న పారిశ్రామికీకరణ దృష్టిలో పెట్టుకుని సమర్థులైన బోధనా సిబ్బందిని శిక్షణ సంస్థల్లో నియమించుకునేందుకు కసరత్తు ప్రారంభమయింది.

ఈ సమావేశాలలో సభ్యులు ఉత్సాహంతో, శ్రద్ధలతో పాల్గొన్నందుకు సంతోషం. సభలు విజయవంతం కావడానికి చక్కని ఆతిథ్యం ఇచ్చి, ఉదయం నుంచి సాయంత్రం వరకు సౌకర్యాలు కల్పించిన ఎఫ్‌కెఎస్ఎస్ నూతన కమిటి అధ్యక్షుడు శ్రీ రమేష్ దాట్లకు కృతజ్ఞతలు. ప్రతి విషయం సభలో కూలంకషంగా చర్చించి అమూల్య అభిప్రాయాలు ఇచ్చిన సభ్యులకు అభినందనలు. 2015-2018 మూడు సంవత్సరాల కాలానికి (ఎఫ్‌కెఎస్ఎస్) నూతనంగా ఎన్నికయిన కార్యవర్గానికి అభినందనలు.

పి. వాసుదేవ రాజు

# యువతకు ఎఫ్‌కెఎస్ఎస్ చేయూత

క్షత్రియ సామాజిక పురోభివృద్ధికి యువతీ యువకుల ఉజ్వల భవిష్యత్తుకు క్షత్రియ సేవా సమితులు, సమాఖ్యలు, సంఘాలు మరింత అంకిత భావంతో పనిచేయాలని, శరవేగంతో అభివృద్ధి చెందుతున్న శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానం, పారిశ్రామికీకరణంను గమనంలో ఉంచుకుని విద్యావంతులు, అర్హులైన క్షత్రియ యువతీ యువకులను తీర్చిదిద్ది ఉద్యోగ, ఉపాధి రంగాలలో ఇతోధిక అవకాశాలు కల్పించడంలో నిమగ్నులు కావాలని విష్ణు విద్యాసంస్థల అధిపతి శ్రీ కె.వి.విష్ణురాజు పిలుపునిచ్చారు. గత నెల 30వ తేదీ హైదరాబాద్‌లో జరిగిన ఫెడరేషన్ ఆఫ్ క్షత్రియ సేవా సంఘమ్స్ (ఎఫ్‌కెఎస్ఎస్) వార్షిక సర్వ సభ్య సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొంటూ పారిశ్రామిక, వాణిజ్య రంగాలలో దేశవ్యాప్తంగా క్షత్రియులు కీలకపాత్ర నిర్వహిస్తున్నారని, అనేక సామాజిక, సంక్షేమ కార్యక్రమాల్లో ప్రధాన భూమిక నిర్వహిస్తున్నందుకు సంతోషంగా ఉందని అన్నారు. ఈ అవకాశాన్ని అందిపుచ్చుకుని క్షత్రియ సామాజిక వర్గంలో విద్యాధికులైన యువతీ యువకులకు భవిష్యత్తులో ఉద్యోగవకాశాలను విస్తృతపరచి, ఆ మార్గంలో వారి నైపుణ్యాన్ని పెంచి వివిధ రంగాలలో శిక్షణ ఇవ్వడంలో తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యోగాలకు శిక్షణతో పాటు, వారిని సమాజంలో బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దేందుకు అర్హులైన వారి ఆర్థికస్థోమతను, కుటుంబ వివరాల గణాంకాలను సేకరించేందుకు క్షత్రియ సమితులు, సంఘాలు, సమాఖ్యలు కృషి చేయాలన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ఏర్పాటు అనంతరం రెండు ప్రాంతాల్లో వివిధ పరిశ్రమలు, ఐటి రంగం విస్తరిస్తున్నది, యువతీ యువకుల ఉద్యోగ, ఉపాధికి సోపానాలు వేస్తున్న ఈ సానుకూల వాతావరణాన్ని సద్వినియోగం చేసుకోవాలని శ్రీ విష్ణురాజు సూచించారు. సమన్వయం, పరస్పర సహకారం సమైక్యత ప్రదర్శించి ప్రతి క్షత్రియుడు సాంఘిక, సామాజిక రంగాలలో భాగస్వామి కావాలన్నారు. విద్యార్థినీ విద్యార్థులకు పోటీని తట్టుకోవడంలో అధునాతన పద్ధతుల్లో వీడియో, టెలికాన్ఫరెన్స్‌ల ద్వారా శిక్షణ సదుపాయాలు ఏర్పాటు చేసుకుంటే మరింత ప్రయోజనకరంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. "జ్యోతి ప్రజ్వలన"తో సర్వసభ్య సమావేశం ప్రారంభమయింది.





ఎఫ్‌కెఎస్ఎస్ చైర్మన్ శ్రీ పి. రాఘవరాజు ప్రసంగిస్తూ తమ కార్యవర్గం గతంలో చేపట్టిన వివిధ సంక్షేమ, సేవా, అభివృద్ధి కార్యక్రమాలను వివరించి తమ కార్యవర్గానికి అన్ని విధాలుగా సహకరించి వెన్నుదన్నుగా నిలిచిన ప్రతి సమితి, వ్యక్తికి కృతజ్ఞతలు తెలిపారు. ఎఫ్‌కెఎస్ఎస్ "క్షత్రియ ప్రభ" ద్వారా సామాజిక వర్గంలో ఉత్తేజం, ఉత్సాహం, నింపి, ఒక వారధిలా పనిచేస్తున్నదని, సమితులు, సంస్థలు కార్యక్రమాలకు విస్తృత ప్రచారం కల్పించడంలో సఫలీకృతమైందన్నారు. ఆర్థికంగా వెసులుబాటు లేని క్షత్రియ వర్గీయులకు అన్నివిధాల అండగా నిలవడంతో పాటు విద్యావంతులైన యువతీ యువకులు విశేష ఉద్యోగ, ఉపాధి అవకాశాలను అందింపుచ్చుకునే రీతిలో, పోటీని తట్టుకునేందుకు వివిధ అంశాలలో "క్షేత్ర" ద్వారా శిక్షణ ఇచ్చి ప్రోత్సహిస్తున్నదన్నారు. ఈ సంస్థను మరింత పటిష్ఠపరచి శిక్షణ కార్యక్రమాలను మరింతమందికి ఉపకరించే కార్యక్రమాలు మొదలయ్యాయన్నారు. లబ్దిదారులను గుర్తించి వారికి సేవలు అందుబాటులో ఉంచేందుకు అర్హులైన వారి గణాంకాలు సేకరించి 'డేటా' బ్యాంక్ సిద్ధం చేస్తున్నట్లు, ఆ వివరాలు వెబ్‌సైట్‌లో పొందుపరుస్తున్నట్లు శ్రీ రాఘవరాజు తెలిపారు. ఈ విషయంలో క్షేత్రస్థాయిలో సమితులు సహకరించాలని కోరారు. ఎఫ్‌కెఎస్ఎస్ బలోపేతం అయ్యేందుకు నిధుల సమీకరణ అవసరమన్నారు.



2015–2018 ఎఫ్‌కెఎస్ఎస్ నూతన చైర్మన్ శ్రీ రమేష్‌దాట్ల మాట్లాడుతూ క్షత్రియ సామాజిక వర్గాన్ని, ముఖ్యంగా యువతను చైతన్యవంతులుగా తీర్చిదిద్దడంలో సమాచార వ్యవస్థను సద్వినియోగం చేసుకోవాలని ''క్షత్రియ ప్రభ'' ద్వారా విజయగాధలను ఉత్తేజపూరిత సందేశాలను వెలుగులోకి తీసుకువచ్చి నూతన మార్గంలో ప్రయాణించాలని అన్నారు. సామాజిక సేవా, సహాయా కార్యక్రమాలలో అందరూ భాగస్వాములు కావాలని ఆకాంక్షిస్తూ నూతన కార్యవర్గం అందరి ప్రోత్సహంతో మరిన్ని నిర్ణాయాత్మక కార్యక్రమాలతో ముందడుగు వేస్తుందన్నారు. వనరులకు లోటులేదని సాంప్రదాయం, విలువలకు పట్టం కట్టి కొత్త విషయాలపై దృష్టి సారించాలన్నారు. నూతన కార్యవర్గంలో మహిళకు ప్రాధాన్యం కల్పించి ఉంటే మరింత శోభాయమానంగా ఉండేదని కెఎస్ఎస్ చైర్మన్ డాక్టర్ కెవిఎల్ఎన్ రాజు అభిప్రాయపడ్డారు. వేదికపై శ్రీయుతులు పి. వరదరాజుగిర, కె. సూర్యనారాయణరాజు, సి.హెచ్ సూర్యనారాయణరాజు తదితరులు ఆశీనులయ్యారు. ◆



# యువతలో స్ఫూర్తి నింపటం "ఎఐకెఎఫ్" లక్ష్యం

అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను ఉపయోగించుకుని క్షత్రియ సామాజిక వర్గాన్ని, ముఖ్యంగా యువతీయువకులను చైతన్యవంతులు చేసే మార్గంలో లక్ష్యసాధన గమ్యంగా ఆల్ ఇండియా క్షత్రియ ఫెడరేషన్ అడుగులు వేయాలని, అందరిలో స్ఫూర్తినింపే కార్యక్రమాలకు విస్తృత ప్రచారం కల్పిస్తూ ముందడుగు వేయాలని ఎంఎన్‌రాజు విద్యాసంస్థల అధిపతి శ్రీ ఎం. ఎన్.రాజు ఉద్బోధించారు. యువత జీవిత లక్ష్యాలను నిర్ణయించుకుని విజయ మార్గంలో పయనించాలంటే మరింత ఉత్సాహం, ఉత్తేజం అలవరచుకోవాలని, ఇందుకు క్షత్రియ సేవా సమితులు, సంఘాలు, సమాఖ్యలు ఇతోధికంగా కృషి చేయాలని కొతవు చెప్పారు. ఎఐకెఎఫ్ 9వ వార్షిక సర్వసభ్య సమావేశాన్ని గత నెల 30న హైదరాబాద్, జూబిలీక్లబ్ ఆవరణలో ప్రారంభిస్తూ వ్యక్తులు కేవలం 'సహాయం' పై ఆధారపడకుండా






'స్వయంకృషి' అలవరచుకున్నప్పుడే స్వతంత్రంగా ఎదిగి ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని ఆయన అన్నారు. ఎఐకెఎఫ్ సర్వ సభ్య సమావేశానికి శ్రీ ఎం.ఎన్.రాజు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. అందుబాటులో ఉన్న మలిక సదుపాయాలు సద్వినియోగం చేసుకుంటూ క్షత్రియ సంఘాలు, సమాఖ్యలు చేపట్టిన సేవా, సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను కింది స్థాయిలో తెలిసేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థినీ, విద్యార్థులలో ఉత్తేజం నింపేందుకు సమితులు



క్షేత్రస్థాయిలో శ్రమించాలన్నారు. క్షత్రియ సమాజ పటిష్టత లక్ష్యంగా సమితులు యువతీ యువకులను బృందాలుగా సమీకరించినట్లయితే వారిని తగిన శిక్షణ, సూచనలు ఇచ్చేందుకు తామే రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తామన్నారు. విద్యార్థి లోకాన్ని ఎలా లక్ష్యసాధన మార్గంలో మళ్లించాలో, వారిని ఏవిధంగా తీర్చిదిద్ది ఉన్నత స్థాయిలో నిలపాలో ఒక ఉపాధ్యాయునిగా తాను అనుభ'ం సంపాదించానన్నారు. గ్రామస్థాయిలో యువత, విద్యార్థినీ విద్యార్థుల అవసరాలు గుర్తించి, వారి ఆర్థిక స్థోమత వివరాలు క్రోడీకరించేందుకు సమితులు పూర్తి కాలం ఉద్యోగులను నియమించుకోవాలని సూచించారు. యువశక్తి వృథా కాకూడదని, ఆరి&థక వనరులు ఒక సమస్య కాదని ఆయన స్పష్టం చేశారు.

ప్రతి వారు అంకితభావంతో, మనసూర్తిగా కృషి చేయాలన్నారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రోజురోజుకూ ఓక్కువవుతున్నందువల్ల యువతను సంసిద్ధం చేసి పోటీ తట్టుకునేట్లు శిక్షణ ఇవ్వవలసిన బృహత్తర బాధ్యత ఫెడరేషన్, సమితులు తీసుకోవాలన్నారు. ఎఐకెఎఫ్ కార్యక్రమాలకు తమ వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని హామి ఇచ్చారు.



ఎఐకెఎఫ్ వార్షిక సర్వసభ్య సమావేశాన్ని తొలుత జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఎఐకెఎఫ్ ప్రతినిధులు శ్రీయుతులు కుల్‌దీప్ సింగ్ సోలంకి, రమేష్ దాట్ల, హుకుంసింగ్ రాణా, జయేంద్రసింగ్ జడేజా తదితరులు పాల్గొన్న సభలో ఎఐకెఎఫ్ అధ్యక్షులు శ్రీ పి. రాఘవరాజు ప్రసంగిస్తూ ఫెడరేషన్ కార్యక్రమాలను వివరించారు. దేశరాజధాని ఢిల్లీ శివారు ఫరీదాబాద్‌లో హర్యానా ప్రభుత్వం మంజూరు చేసిన సువిశాల స్థలంలో ఫెడరేషన్ కేంద్ర కార్యాలయ నిర్మాణం త్వరలో ప్రారంభించనున్నట్లు చెప్పారు. జాతీయంగా, అంతర్జాతీయంగా ఈ కేంద్ర భవనం క్షత్రియ సామాజిక వర్గానికి దేశరాజధానిలో అన్నివిధాల సహాయ కేంద్రమవుతుందన్నారు. భవన నిర్మాణానికి నిధుల సమీకరణపై సమితులు, సంఘాలు, సమాఖ్యలు, వదాన్యులు దృష్టి నిలపాలన్నారు. "హెల్ప్‌లైన్" డెస్క్ ఏర్పాటు చేసి సందర్శకులకు అవసరమైన సమాచారం ందుబాటులోకి తెస్తామన్నారు. అదేవిధంగా విద్యావంతులైన యువతీ యువకులకు అన్ని రంగాలలో శిక్షణ ఇచ్చి ఉద్యోగ, ఉపాధిరంగాలలో స్థిరపడేందుకు "క్షేత్ర" సంస్థ కృషి చేస్తున్నదన్నారు. అవసరార్థులను, అర్హులను గుర్తించి సమాచారం నిక్షిప్తం చేసే 'వెబ్‌సైట్'ను సిద్ధం చేస్తున్నమన్నారు. భవిష్యత్తులో ఫెడరేషన్ మరిన్ని శిక్షణ సేవా, సహాయ కార్యక్రమాలను చేపట్టి యువతకు ఉద్యోగ కల్పనలో చేయూత నివ్వనున్నట్లు శ్రీ రాఘవరాజు చెప్పారు.

ఎఐకెఎఫ్, ఎఫ్‌కెఎస్‌ఎస్‌లకు ఉచిత సేవలందిస్తున్న అడిటర్ శ్రీ రామచంద్రరాజును రానున్న కాలానికి కూడా అడిటర్‌గా నియమిస్తూ సర్వసభ్య సమావేశాలు ఏకగ్రీవంగా తీర్మానించారు.



మనసులో అసూయ కంట్లో నలుసులా బాధ కలిగిస్తుంది

# ఎఫ్‌కెఎస్ఎస్‌కు నూతన నాయకత్వం



**ఆ**గస్టు30 వ తేదీన జరిగిన ఫెడరేషన్ ఆఫ్ క్షత్రియ సేవా సంఘమ్స్ 13వ వార్షిక సర్వసభ్యాసమావేశంలో 2015–2018 సంవత్సరాలకు 14 మందితో నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికయింది. ఎఫ్‌కెఎస్ఎస్ ఛైర్మన్‌గా శ్రీ రమేష్ దాట్ల ఎన్నికకాగా వైస్ ఛైర్మన్‌గా శ్రీయుతులు సిహెచ్ వెంకటపతిరాజు, ఎన్.గణేశ్‌రాజు, గాదిరాజు సుబ్బరాజు, ప్రధాన కార్యదర్శిగా శ్రీ పి. నాగరాజు ఎన్నికయ్యారు. కోశాధికారిగా శ్రీ పి. వెంకటేశ్వరరాజును సంయుక్త కార్యదర్శులుగా శ్రీయుతులు ఎం. సత్యనారాయణరాజు, పి. జగన్నాథరాజును ఎన్నుకున్నారు. ఎక్స్ అఫిషియో సభ్యులుగా ఇప్పటివరకూ అధ్యక్షులుగా వ్యవహరించిన శ్రీ పి. రాఘవరాజును ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా శ్రీయుతులు ఎం.రంగరాజు, ఎం. శివరామరాజు, ఎస్ఆర్ఆర్‌వి నరసింహరాజు, ఆంజనేయరాజు, ఎం. రంగరాజు, కె. శ్రీనివాసరాజు, పి. శ్రీహరిరాజు ఎన్నికయిట్లు ప్రకటించారు. ఎఫ్‌కెఎస్ఎస్ నూతన కార్యవర్గం నేతృత్వంలో సేవా, సహాయ, కార్యక్రమాలను మరింత విస్తృతం కాగలవని పలువురు ఆశాభావం వ్యక్తం చేశారు. ఫెడరేషన్ పురోభివృద్ధికి సాయశక్తుల కృషిచేస్తామని నూతన కార్యవర్గం హామీ ఇచ్చింది.

# "ఈత"లో పతకాల పంట. హంసిని ఇంట

**పూ**వు పుట్టగానే పరమళిస్తుందన్న చందానా హంసిని విద్యార్థిని దశ నుంచే ప్రతిభాపాటవాలు ప్రదర్శించడం ప్రారంభించింది. భారతీయ విద్యాభవన్ ఆత్మకూరి రామారావు పాఠశాలలో 6వ తరగతి విద్యార్థిని హంసిని చదువులోనూ, క్రీడలు ఇతర రంగాల్లోనూ తనదైన శైలిలో దూసుకువెళ్తున్నది. ఎనిమిదేళ్ల వయసులోనే రాష్ట్రస్థాయికి ఎదిగి ఇప్పుడు జాతీయ స్థాయిలో గుర్తింపు సాధించింది. సెలవుల్లో ఈత నేర్చుకున్న హంసిని శిక్షకుడు షాహెద్ ప్రోత్సహించారు. మూడేళ్ల వ్యవధిలో 'ఈత'లో అనేక అవార్డులు సొంతం చేసుకుంది. హంసిని తల్లిదండ్రులు బిందు, రవికుమార్ మరింత ప్రోత్సహిస్తూ, కుమార్తెను విజేతగా నిలపడంలో అధ్యాపకులు సహకరిస్తున్నారన్నారు.



**సాధించిన విజయాలు:** నగరంలో 2012లో జరిగిన మేయర్స్ కప్‌లో 50 మీటర్ల ఫ్రీస్టైల్ విభాగంలో బంగారు, బ్రెస్ట్‌స్ట్రోక్ విభాగంలో రజత పతకం. రాజీవ్‌గాంధీ స్విమ్మింగ్ ఛాంపియన్ షిప్‌లో 50మీటర్ల బ్రెస్ట్‌స్ట్రోక్ విభాగంలో బంగారు, రజిత పతకాలు, రాష్ట్రస్థాయిలో జరిగిన 29వ సబ్ జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ ఆక్వాటిక్ ఛాంపియన్‌షిప్‌లో 50మీటర్ల బ్యాక్‌స్ట్రోక్ విభాగంలో రజితం. ఫ్రీస్టైల్‌లో కాంస్యం. 58వ ఇంటర్‌స్కూల్ డిస్ట్రిక్ లెవల్ పోటీల్లో 14 ఏళ్లలోపు విభాగంలో 100 మీటర్ల బ్యాక్‌స్ట్రోక్‌లో రజిత పతకం. వరంగల్‌లో జరిగిన 30వ సబ్ జూనియర్ ఆక్వాటిక్ పోటీలు 2013లో 100 మీటర్ల ఫ్రీస్టైల్ విభాగంలో రజితం. 59వ ఇంటర్‌స్కూల్ డిస్ట్రిక్ లెవల్ 14 ఏళ్లలోపు పోటీల్లో, 400, 200ల మీటర్ల ఫ్రీస్టైల్‌లో రజిత పతకాలు. అలాగే రాష్ట్రస్థాయి పోటీల్లో 400ల మీటర్ల విభాగంలో కాంస్యం. విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయిలో 34వ సబ్ జూనియర్ వింటర్ ఆక్వాటిక్ పోటీలు 2013లో 200ఐఎంలో 100 మీటర్ల ఫ్రీస్టైల్‌లో కాంస్య పతకాలు. రాష్ట్రస్థాయిలో 31వ సబ్‌జూనియర్ ఇంటర్‌డిస్ట్రిక్ ఈత పోటీలు 2014లో 200 ఐఎం (ఇండివిడ్యువల్ మెడ్లీ)లో 100 మీటర్ల ఫ్రీస్టైల్, 50 మీటర్ల ఫ్రీస్టైల్ విభాగాలలో మూడు బంగారు పతకాలు 50 మీటర్ల బ్యాక్‌స్ట్రోక్ బ్రెస్ట్ స్ట్రోక్‌లలో రజిత బటర్‌ఫ్లై స్ట్రోక్‌లో కాంస్యం సాధించి "ఈత రాణి" గా హంసిని రికార్డు సాధించింది.



ప్రపంచం భిన్నంగా కనిపిస్తుంది కాని అందులో దాగిన తత్వం ఒక్కటే.

# YOU ARE YOUR MIND – 58



**B**e Not an Imitator

Be an Initiator.

Before Columbus, all adventurers sailed close to the shore, within sight of land. That was the accepted way to sail.

But Columbus dared to be different. He refused to do what others did. He sailed perpendicular to the shore straight out to sea. He let go off the known and sailed out into unknown. So he became one of our great heroes. He was a revolutionary. He was not an imitator, but an initiator.

All the human progress has been made by the people, who refused to think, feel and act like everyone else. They are revolutionaries.

John F Kennedy's thought to put man on the moon was a revolution.

Mahatma Gandhi's dream of freeing India is a revolution.

All the progress has come from the risk-takers, who are willing to visit the places that scared them. Ranging from the discovery of fire to the creation of personal computer are the events come from their courage and they are the revolutionaries.

Some people like, Benjamin Franklin, Mahatma Gandhi, Martin Luther King, Mother Teresa, Mandela, Swamy Vivekananda, Abdul Kalam and many more connected their lives with a kind of crusade and dedicated their lives for a cause. They engaged their hearts. They got emotionally engaged.

They know, their minds are strong  
Their Strength is their minds.  
They are always stronger than their weakness.  
Their strength is always real.  
They never forget that they are strong.  
They know risking is not easy, but they risk.  
They risk to grow.  
They know risk is not a step, it is a leap.

All the extraordinary people were the ordinary people once. But they changed themselves and changed the world. They created something extra-ordinary. They built the road for the humanity.

Though you are an ordinary person, you can also become an extraordinary person and can become a creator of history.

You start feeling good about yourself first. Then you can do great work and create great things. You can make them raise their standard of excellence even higher. It takes you to places of increasing value, joy and internal peace.

Have enormous control and respond to what life sends your way. Do your best possible way in every dimension of your life?.

**Then let life do the rest. It keeps balancing between 'making it happen' and 'letting it happen'.**

**Man is not on this earth by chance. He is here with a purpose. That purpose is to grow into a mountain, not to shrink to a grain of sand.**

You are not your moods, but the force far bigger than them.

You are not your psychology but the power far wiser than it.

Most of us are like a bunch of lab mice, that have been conditioned to run on a treadmill for a little piece of cheese. This should not be the case. There is something more to life. That is a dynamic life.

Awareness precedes choice.  
Choice precedes change.  
Choice points offers.  
Choice indicates a bigger life.  
Select the bigger life.  
If not you remain in a herd of lemmings.

As a new born, your life starts its journey from its 'home'. At the end of the journey, life reaches its original 'home', and that will become 'home-coming'. The Home-coming' is certain to every life, whether it is good or bad, great or small, but you can make it good and great if you wish.

Most of the people believe that it takes months and years to transform their lives. But actually you can transform your life in an instance, by making a single decision courageously and by abiding by decision.

Resolve to leave the unwanted gravitational forces of the crowd and to live truly in your own self. It may be a little difficult in the beginning. Take the example of space shuttle. It uses more fuel and energy for the first few minutes to reach into the orbit. Then, its further journey is easy. You also need such force and strength to come out of the box. Then it will be easy. The life will be like a butterfly, which emerges from the stage of caterpillar from a cocoon.

**Patanjali said:**

Your thoughts break their bonds.  
Your mind transcends limitation.  
Your consciousness expands.  
You will be in a new world.  
You gain force.  
You gain wisdom.  
Your talents will be alive.  
You will be a great person.  
You achieve your dreams.  
You will have self-awakening.  
You die in your old form.  
You are born in your new form.

**M.N.Raju,** Chairman

MNR Educational Trust, **Email:mnr@mnrindia.org**

# Contentment, Happiness & Bliss



D.V. Raju

Satisfaction and contentment are the cornerstones of happiness. Modern day lifestyles have assigned to consumption and indulgence, cult status. Hedonism seems to be the order of the day with abject materialism now the yardstick to measure success and achievement. The need for more is relentless and unending. It almost has become the pivot around which life revolves. It brings along its siblings of thirst for power and fame. Are we on a wrong trajectory? Is ambition the nemesis of contentment? The greed for more does propel one to work harder, better and stimulates innovation and creativity but do we know where and when to say, 'That's enough'?

Renunciation is an aspect of the path to spirituality. But if renunciation is misinterpreted, it could lead to depravity that would only bury the seeds of desire deep into the soil of the subconscious. These could germinate over time to burst forth as unbridled lust and insatiable hunger.

Is contentment merely a virtue? Is it a Neuro-hormonal complex that is part of one's personality? Why are some individuals more ambitious, or have greater appetites or for that matter, a higher libido? There is a neurological basis, a centre that had been identified to regulate these primal desires. It is located in groups of neurons located in the ventral portion of the hypothalamus, a small area in the vicinity of the pituitary gland. These neurons set the Programme that determines the quantum for gratification. Are we merely victims of these set points? Can we break the shackles of this grey matter that makes us lust for material things?

Whether renunciation is the path we should embark upon, is a moot point. The human brain has an inbuilt Programme or software that can reformat the operating system. The operating system is a Programme with inputs from the database of all memories, maybe of past births as well, that determines the set point of each individual in accordance to his unfulfilled desires.

The human brain is equipped with a frontal lobe that sits above the hypothalamus. Our free will is the ability to transcend this inbuilt Programme and function autonomously. This free will or the Programme to rewrite the operating system is known as **'vivekabuddhi or the power of discrimination'**. The power of discretion is the wisdom that can make oneself, unravels the operating Programme. It gives one insight and awareness of one's own predispositions, tendencies and weaknesses, the highest form of intelligence that can be reprogrammed. It is intelligence that not only reprograms but also has the ability to realize its true nature as being the witness of the Programme that is unfolding.

The perceiver is also the perceived. The subject and object are mere projections of the Self on itself. The sublimation of intellect lies in its ability to efface itself and analyses itself, analogous to the eye turning on itself to be able to see itself. The human brain is equipped with the capability of realizing that it is part of the whole and also the whole, simultaneously.

A Sloka from the Upanishads says: 'Aum poornamadah poornamidam poornaat poornamudachyate' — 'Aum, That is complete, this is complete, from completeness comes completeness.' And, 'Poornasya poornamaadaaya poornamevaavashishcyate' – 'if completeness is taken away from completeness, only completeness remains'.

Happiness or contentment is the interaction between subject and object. Bliss is realization of the underlying unity of subject and object. At the moment of this exultation, there remains no object that can ever satiate the subject. All that remains is a state of unified bliss that transcends any dichotomy. ◆

# Happiness.. the greatest desire

**W**hat is happiness? It must be a question many of us have reflected on and will think about frequently in the course of our lives. Being happy and experiencing happiness is cherished and treasured yet it is as elusive as mist and as untouchable as the beauty of a full moonlit night. "Happiness is not the satisfaction of whatever irrational wishes you might blindly attempt to enjoy. Happiness is a state of non-contradictory joy - a joy without penalty or guilt... Happiness is possible only to a rational man, the man who desires nothing but rational goals, seeks nothing but rational values, and finds his joy in nothing but rational actions... there are no victims and no conflicts of interest among rational men, men who do not desire the unearned. Can we state that it is one of the greatest desires of the human heart? We might. Most of us are driven to better our circumstances, improve our well being and catch that happy vibe along the way. Because we all live for that moment of utter fulfillment; for that feeling of joy when everything in the world seems perfectly right. What makes you personally happy might not be the key to happiness for your spouse, friend or neighbour. Some of us are genetically made up to be happier people than others. You may thank or curse

*(Continued on page 12)*



*If opportunity doesn't knock, build a door.*

# DROUGHT SITUATION AND IRRIGATION MEASURES



**Dr. Indukuri Satyanarayana Raju**

**Preamble:** The Telugu speaking states of AndhraPradesh and Telangana are presently reeling under severe drought situation along with other parts of India due to vagaries of monsoon. As a result the farmers are facing a crisis worrying about loss of kharif crop this year and their bread and butter is stake. The major dams such as Srisailam, NagarjunaSagar, Pochampadu, Jurala, Somasila, Singuru, and all medium and minor size reservoirs are dry with no live storage capacity for irrigation of this year kharif and transplantation across the state is just 20% compared to normal year and that too very late transplantation. Only the situation of Godavari Delta ayacut is better with moderate river flows at Dowlaiswaram Sir Arthur Cotton Barrage leading to transplantation of 10 lakh acres in east and west Godavari districts. Hence the back ground of drought which is called as **Kshamam**in Telugu and a case study of Krishna delta faced such a crisis situation in the year 2002 well managed by the AUTHOR as the then Superintending Engineer of Vijayawada was presented for awareness.

**Drought and Irrigation measures:Drought** is a situation of water shortage. According to Metrological department of India drought is situation where there is 25% deficient rainfall than that of normal years. The reflections of Drought situation will presence of dried up Dams, reservoirs, minor irrigation tanks, and Bore wells, depletion of Ground Water Table , shortage of drinking water for Human and cattle consumption leaving alone no water for irrigation for season. According to Irrigation Commision(1972) of India, the drought affected areas for Relief Measures will be declared based on criteria if less than 30% of cultivable area is irrigated and rainfall is less than 25% than normal year rainfall.

India receives over 4000 Billion Cubic Metres (BCM) water from average rainfall of 1170mm in any normal year of which 5% is locked up in SNOW (normally rain fall varies from 100mm in Rajasthan to over 3000mm in Chirapunji of Tripura in India). The drought normally occur once in every 4-5 years cycle according to experience and general observations of irrigation department. Due to drought prevalence it is estimated that there will be food shortage of 15 million tons worth Rs.3600 crores and labour days lost will be 1250 million days of employment valued at Rs.1874 crores (Estimated during 1987 drought in India).

**Drought Measures and Role of Irrigation:**

- Employment for agriculture dependantlabour to be created by taking up development works such tank siltation including Tank bund restoration, new irrigation wells, deepening of wells, canals desiltation, on-farm development works in Drought area to avoid migration of labour.
